USAID
FROM THE AMERICAN PEOPLE

Room to Read

# CHILDREN'S LITERATURE AWARDS 2024

## SUBMISSION CRITERIA AND PROCESS



## రూమ్ టు రీడ్ టీచర్ / లైబ్రేరియన్స్ చాయిస్ అవార్డ్

పిల్లల్లో సాహిత్యాభిలాషను పెంపొందించడంలో పఠనం, కథలకు ఉన్న గొప్ప స్థానాన్ని గుర్తించే లక్ష్యంతో రూమ్ టు రీడ్ సంస్థ పిల్లల సాహిత్య అవార్డులను ప్రతీ సంవత్సరం అందించనుంది. భారతీయ భాషల్లోని వైవిధ్యమైన, నాణ్యతతో కూడిన పిల్లల సాహిత్యాన్ని ప్రోత్సహించడమే మా సంస్థ లక్ష్యం. భారతదేశంలో ఉన్న పిల్లల సాహిత్యం స్థాయిని, ప్రాముఖ్యతను పెంపొందించడమే ఈ అవార్డులను అందించడం వెనుక మా ఉద్దేశం. అలాగే, భారతీయ భాషల్లో జరుగుతోన్న సృజనాత్మక రచనను ప్రోత్సహించాలనే భావనతో మేము ఈ అవార్డులతో మీ ముందుకు వచ్చాము. ఈ అవార్డుల కార్యక్రమం బాలల సాహిత్యం ప్రాముఖ్యతపై చర్చను ప్రోత్సహిస్తుందని మేము భావిస్తున్నాము. అలాగే భారతీయ భాషల్లో కొరవడిన బాలల సాహిత్య విజ్ఞానంపై కూడా ఇది చర్చకు దారి తీస్తుందని మేం నమ్ముతున్నాము.

రూమ్ టు రీడ్ టీచర్ / లైబ్రేరియన్స్ కేటగిరీలో భాగంగా తెలుగు భాషలో అత్యుత్తమంగా అమ్ముడైన బాలల పుస్తకాల నామినేషన్లను మేం ఆహ్వానిస్తున్నాం. 3-8, 8-12 సంవత్సరాలకు సంభంధించిన రెండు కేటగిరీల్లో ఈ అవార్డును అందజేస్తాం. ఈ అవార్డు కేటగిరీ ద్వారా తరగతి గదిలో ప్రధానంగా టీచర్ల ద్వారా సాహిత్యాన్ని ప్రోత్సహించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ అవార్డు కేటగిరీ పేరు సూచించినట్లుగానే, పిల్లలకు సంబంధించిన పుస్తకాల్లో నుంచి తమకు నచ్చిన పుస్తకాన్ని ఎంచుకునే అధికారం ఉపాధ్యాయులకు ఉంటుంది. పిల్లల్లో అక్షరాస్యత, సాహిత్యాభిలాషకు మద్దతుగా ఉంటుందని, పిల్లలను చదువడం వైపు ప్రోత్సహిస్తుందని భావిస్తూ ఉపాధ్యాయులు ఎంచుకున్న పుస్తకానికి మేము సముచిత గౌరవం అందిస్తాం.

ఈ కేటగిరీలో కేవలం ప్రచురణకర్తలు మాత్రమే తమ సంబంధిత ప్రచురణల కోసం నామినేషన్లను సమర్పించవచ్చు. నామినేషన్ కేటగిరీలు ఇలా ఉన్నాయి.

- 2015-2020 మధ్యలో ప్రచురించిన లేదా పున:ముద్రించిన బొమ్మలతో కూడిన పిల్లల పుస్తకాలు పరిగణలోకి తీసుకొనబడుతాయి. 2015 కంటే ముందు, 2020 తర్వాత ముద్రించిన పుస్తకాలను పరిణనలోకి తీసుకోబడవు.
- నిజంగా తెలుగు భాషలో రాసిన లేదా భారతదేశంలో ప్రచురితమైన ఇతర భారతీయ భాషల



నుంచి తెలుగులోకి అనువదించిన పుస్తకాలను సమర్పించవచ్చు. విదేశీ భాషల నుంచి తెలుగులోకి అనువదించిన పుస్తకాన్ని నామినేట్ చేస్తే తిరస్కరించబడుతాయి.

- నామినేట్ చేసిన పుస్తకంలో కనీసం 75 శాతం బొమ్మలతో కూడిన అంశాలు ఉండాలి.
- పై ప్రమాణాల ఆధారంగా పుస్తకాలను షార్ట్ లిస్ట్ చేస్తారు. అలాగే నామినేట్ అయిన పుస్తకాలు 2023 డిసెంబర్ 31 నాటికి అమ్ముడైన కాపీల సంఖ్యను కూడా పరిగణలోకి తీసుకుంటారు.
- భారతదేశంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వేసిన ఓట్ల ఆధారంగా విజేతను ఎంపికను చేస్తారు.

ఒక కేటగిరీ కింద గరిష్టంగా 5 నామినేషన్లను సమర్పించవచ్చు.

2024 మే 1 నుంచి 2024 మే 31 వరకు నామినేషన్లను సమర్పించవచ్చు. మే 31తో గడువు ముగుస్తుంది.

ఈ కింది అవార్డు కేటగిరీల్లో రూమ్ టు రీడ్ ఎంట్రీలను ఆహ్వానిస్తోంది.

రూమ్ టు రీడ్ టీచర్ / ,లైబ్రేరియన్స్  చాయిస్ అవార్డ్ 3-8

రూమ్ టు రీడ్ టీచర్ /  లైబ్రేరియన్స్ చాయిస్ అవార్డ్ 8-12

ఏదైనా సహాయం, సహకారం, సందేహాల నివృత్తి కోసం RtR.Awards@roomtoread.org కు మెయిల్ చేయండి.